వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

పూజల్లో పాల్గొన్న భక్తులు

జూలపల్లి, మార్చి 25 : కుమ్మరికుంటలో నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో సోమవారం యాగశాల ప్రవేశం, రక్షా బంధనం, అంకురార్పణం, మండపారాధన, శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఆరాధన, నవగ్రహారాధన, అగ్నిప్రతిష్ఠ ఆవాహిత దేవతా హోమాలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. చిరుతల రామాయణం బృందం గ్రామస్తులకు అన్నసంతర్పణ చేశారు. ఇక్కడ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, నాయకులు కుంట రాజేశ్వర్‌రెడ్డి, కొత్త మల్లేశం, కామరాజు, దిడ్డి శంకరయ్య, ఓరుగంటి రవీందర్‌రావు,ఎల్కపెల్లి రాజు, శాతళ్ల కాంతయ్య, కొత్త శ్రీధర్, వేదపండితులు కృష్ణమాచార్యులు, రామాచార్యులు, అర్చకులు బండవరం ఎంబేర్ మనార్‌స్వామి, బీ రామాంజం పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవేంకటేశ్వర స్వామి రథోత్సవం

దొంగతుర్తిలో రథోత్సవంలో పాల్గొన్న విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మారం,మార్చి25: మండలంలోని దొంగతుర్తి గ్రామంలో సోమవారం శ్రీలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి రథోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 20 నుంచి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. చివరి రోజు స్వామి వారి రథోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కు లు చెల్లించుకున్నారు. నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఈ వేడుకలకు హాజరై పూజ లు నిర్వహించి రథాన్ని లాగారు. కార్యక్రమం లో ఎంపీటీసీ దాడి సదయ్య,ఏఎంసీ మాజీ చొప్పరి చంద్రయ్య,మాజీ ఉప సర్పంచ్ ముత్యాల చంద్ర శేఖర్,బండి సురేశ్, అనుమాల సాగర్,సంకరి చిన్న ఓదెలు, బాలసాని లింగయ్య, చిట్టవేని సదయ్య, మేరుగు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకలకు హాజరైన విప్ అడ్లూరి

మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వేడుకలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. గోపాల్‌రావుపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు, దొంగతుర్తిలో శ్రీలక్ష్మీ గోదాదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విప్ లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. ఆయా ఆలయాల్లో విప్ ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామానికి ఎస్సారెస్పీకి అనుబంధంగా చేపట్టే ఉప కాల్వ నిర్మాణంపై రైతులు చర్చించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు సముద్రాల అశోక్‌రావు, గొల్లపల్లి సత్యనారాయణ,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు కొడారి హన్మయ్య, పాలకుర్తి రాజేశం,చింతల జగన్మోహన్ రెడ్డి, రూప్లా నాయక్, కోమటిరెడ్డి దేవేందర్ రెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, జుంజిపల్లి రమేశ్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ సిటీ : సంబురాల్లో నృత్యం చేస్తున్న రామగుండం సీపీ

కాల్వశ్రీరాంపూర్ : హోలీ వేడుకల్లో ఎస్ఐ ఓంకార్ యాదవ్‌తో యువకులు

మంథని: హోలీ వేడుకల్లో మహిళలు, చిన్నారులు

రంగుల సంబురం

పెద్దపల్లి/ఓదెల/ధర్మారం/కాల్వశ్రీరాంపూర్/కోల్‌సిటీ/సుల్తానాబాద్/రామగిరి/కమాన్‌పూర్/జూలపల్లి/జ్యోతినగర్ (రామగుండం), మార్చి25: హోలీ పర్వదినాన్ని జిల్లాలో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. యువకులు, మహిళలు, పిల్లలు, వివిధ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. యువకులు వీధుల వెంట బైక్‌ల మీద తిరుగుతూ స్నేహితులకు రంగులు పూశారు. మధ్యాహ్నం వరకు వేడుకల్లో పాల్గొని ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు.

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ పాల్గొన్నారు. ఉద్యోగులు, సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ రంగులు చల్లుకున్నారు. జూలపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ వేడుకల్లో పాల్గొన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో స్థానిక యువకులు ఎస్ఐ ఓంకార్‌యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. సుల్తానాబాద్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఠాణాలో పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో పాటు పారిశుధ్య కార్మికులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అన్ని పార్టీల నాయకులు, కార్పొరేటర్లు హోలీ వేడుకలు జరుపుకొన్నారు. గోదావరిలో పలువురు స్నానాలు ఆచరించారు. గాంధీనగర్ ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో పోచంపల్లి రాజయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని స్పందన క్లబ్‌లో చిన్నారులు, రామగుండం రైల్వే వ్యాగన్ డిపోలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ ఆధ్వర్యంలో కార్మికులు పరస్పరం రంగులు చల్లుకున్నారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలో నిర్వహించి వేడుకలోల మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, ముల్కూరు శ్రీనివాస్, గాండ్ల మోహన్, శ్రీధర్, భూమేశ్, సమ్మయ్య, శివ, సంతోష్, బోనాల సతీశ్, రాసకొండ శంకర్, అనవేన శ్రీనివాస్ పాల్గొన్నారు

పెద్దపల్లి : హోలీ వేడుకల్లో అదనపుల కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్, అధికారులు

మంథనిలో

మంథని/మంథని రూరల్, మార్చి 25: మంథనితో పాటు మండలంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పలువురు యువకులు డీజే సౌండ్స్ మధ్య నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు హోళీ వేడుకలు నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా పట్టణంలోని వ్యాపార సముదాయాలు మూసి ఉండడంతో ప్రధాన చౌరస్తాలు నిర్మానుషంగా దర్శనమిచ్చాయి.

సుల్తానాబాద్ : రంగులు పూసుకుంటున్న చిన్నారులు

రామగుండం కమిషనరేట్‌లో ..

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 25: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. సీపీ ఎం శ్రీనివాసులుతో పాటు పోలీసు ఉన్నతధికారులు పరస్పరం రంగులు పులుముకునారు. ఈ సందర్భంగా సీపీ హోలీ శుభకాంక్షలు తెలిపారు. ఇక్కడ మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీలు గజ్జి కృష్ణ, ఏసీపీ ఎం రమేశ్, వెంకటేశ్వర్లు, ఆర్ ప్రకాశ్, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఉన్నతాధి కారులు, కమిషనరేట్ పరిధి పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం ఉన్నారు.

జ్యోనగర్(రామగుండం) : ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో హోలీ సంబురాల్లో పెద్దలు, చిన్నారులు

ఓదెల: హోలీ వేడుకల్లో కేరింతలు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, GUNTHA SANTOSH, R/o. 8-178/1, Gollapally, Jagityal, TS, have Changed My Name as GUNTHA SANTHOSH KUMAR, S/o. Jagannatham.
NT-311781

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వైభవంగా రుక్మిణీ సమేత శ్రీకృష్ణ కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

కాల్వశ్రీరాంపూర్,మార్చి25 :మండల కేంద్రంలోని శ్రీకృష్ణాలయంలో రుక్మిణీ సమేత శ్రీకృష్ణ కల్యాణాన్ని యాదవ సంఘం ఆధ్వర్యంలో వేదపండితులు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు చేశారు. కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గాజనవేన సదయ్య, యాదవ సంఘం సభ్యులు, వార్డు సభ్యులు ఉన్నారు.

ఎఫ్ఏసీ నియామకంపై అభ్యంతరాలు

పెద్దపల్లి కమాన్, మార్చి 25 : ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందనున్న పీ సంపత్ రావు (ఎఫ్ఏసీ ఎంఈవో) ఐదు మండలాలకు ఎంఈవోగా వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 1 నుంచి ఆయన స్థానంలో ఉమ్మడి రామగుండం మండలానికి చెందిన రామగుండం, ఎంఈవో ను ఎఫ్ఏసీగా నియమించకుండా 60కిలోమీటర్ల దూరంలో విధులు నిర్వహిస్తున్న ఓదెల ఎంఈవోను నియమించడం నిబంధనలకు విరుద్ధమని పీఆర్‌టీయూ(టీఎస్)జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అందరికీ అందుబాటులో ఉన్న సమీప మండల విద్యాధికారులను ఎఫ్ఏసీ ఎంఈవోగా నియమించాలని కర్రు సురేశ్ డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, మార్చి25: తారుపల్లి మాజీ సర్పంచ్ బైరం రమేశ్ తండ్రి యాదగిరి ఆదివారం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఐడీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఈద శంకర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు.మృతుని అంత్యక్రియల్లో పాల్గొని, పాడె మోశారు. తాను కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ గా పని చేసిన కాలంలో యాదగిరి తనతో కలిసి పని చేశా డని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బాబా ఆలయంలో అన్నదానం

సుల్తానాబాద్, మార్చి 25: పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో భక్తులకు అన్నదానం చేశారు. సోమవారం ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. దాతలు వలకట్ల రాజేశ్వరి రాజేశం మధురమ్మ, వేణుగోపాల్, విశాల భరత్‌కుమార్, మనిషా భూమిక నిషిక, రూపికల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజున బాబా ఆలయంలో అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి జూలూరి అశోక్, సాయిబాబా భక్త బృందం మహిళా గ్రూప్ సభ్యులు పావని, నీరజ, లత ప్రమోదిని, రాజేశ్వరి, లక్ష్మి, భారతి, నగునూరి అశోక్, అయిత రమేశ్, చకిలం మారుతి, సంజీవ్, బుర్ర శ్రీనివాస్, ఏనుగు నరేందర్‌రెడ్డి, పిట్టల వెంకటేశం, సిరిపుర రమేష్, పెగడ చందు, చకిలం అరుణ్, తుమ్మ రాజ్‌కుమార్, జగాలు, బొమ్మిదేని రాజేశ్, వెంగల యాదగిరిలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రొడ్డ శంకర్‌కు సాయం అందిస్తున్న స్నేహితులు

స్నేహితుడి చికిత్సకు చేయూత

రామగిరి, మార్చి 25: ఆనందంలోనే కాదు... కష్టాల్లో ఉన్నప్పుడు కూడా తోడుంటామని నిరూపించారు స్నేహితులు. మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రొడ్డ శంకర్‌కు రెండు కిడ్నీలు పాడైపోవడంతో డయాలసిస్ చేసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అతని స్నేహితులు చలించి పోయారు. సంతోషంలోనే కాదు బాధల్లోనూ తోడుండాలని నిర్ణయించుకున్నారు. తమతో చదివిన మిత్రులకు విషయం తెలిపారు. అందరూ ఒకటై తన మిత్రునికి సాయం అందించాలని తలచి తలా కొంత పోగు చేశారు. మొత్తం రూ.1,08,767లను సోమవారం అందజేసి ఔదార్యం చాటుకున్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

సీతారామాంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన పూజలు

జ్యోతినగర్, మార్చి 25: ఎన్టీపీసీ భీమునిపట్నంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం(చిలుకలయ్యగుడి) పునర్నిర్మాణంతో సోమవారం ఆలయంలో ఆలయ ప్రతిష్ఠాపన పూజలకు అంకురార్పణ చేశారు. ఈ నెల 27 వరకు ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించనున్నారు. మొదటి రోజున త్రిదండి రామానుజ చిన జీయర్ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు నవీన్‌కుమార్ ఆచార్య, జగన్నాథ, అనంతా చార్యులు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. రక్షాబంధం, అగ్నిప్రతిష్ఠ, అర్చన, ఇతర పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు చెప్యాల రామారావు, సభ్యులు శ్రీపతిరావు, శరత్‌రావు, కేశవరావు, ఈశ్వర్, సతీశ్‌రావు, సత్యనారాయణరావు ఉన్నారు.

అపార్ట్‌మెంట్‌లో షార్ట్ సర్క్యూట్

- రూ. 2లక్షల మేర ఆస్తి నష్టం

మంథని, మార్చి 25: మంథనిలోని సీఆర్‌కే అపార్ట్‌మెంట్‌లోని 306 ఫ్లాట్‌లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నంబర్ 306లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సూర్యప్రకాశ్‌రావు కుటుంబం అద్దెకు ఉంటున్నది. సోమవారం ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. ఆ సమయలో ఇంట్లో ఉన్న సూర్యప్రకాశ్ రావు భార్య శ్రీలత కేకలు వేసుకుంటూ బయటికి వచ్చి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఇన్‌ఛార్జి ఫైర్ ఆఫీసర్ సదానందం, ఫైర్‌మెన్ శ్రీనివాస్, డ్రైవర్ ఆపరేటర్లు రమేష్, నాగరాజు సంఘటన స్థలానికి వెళ్లి మంటలను ఆర్పివేశారు. ఈ మంటల్లో దాదాపు రూ. 50వేల నగదు, రూ.1.50లక్షల విలువ చేసే ఆస్తి దగ్ధమైందని అధికారులు తెలిపారు.

'నమస్తే' బ్యూరోకు పరామర్శ

ప్రకాశ్ రావును పరామర్శిస్తున్న ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి

సిరిసిల్ల రూరల్/ బోయినపల్లి, మార్చి 25 : నమస్తే తెలంగాణ దినపత్రిక కరీంనగర్ బ్రాంచి మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కడపత్రి ప్రకాశ్‌రావు తల్లి సావిత్రిబాయి ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించింది. సోమవారం వారి స్వగ్రామమైన తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామ పరిధిలోని నైనివారిపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఉదయం ప్రకాశ్‌రావు, ఆయన కుటుంబ సభ్యులను నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, తెలంగాణ టుడే ఎడిటర్ శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపరేషన్స్ జీఎం సీహెచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, ఏనుగు మనోహర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పరామర్శించారు.

అక్రమంగా ఇసుక తరలింపు

- పోలీసుల మెరుపు దాడులు
- మూడు లారీలు, ఎక్స్‌కవేట్ పట్టివేత

లారీలు, ఎక్స్‌కవేటర్ స్వాధీనం చేసుకున్న పోలీస్ సిబ్బంది

ముత్తారం, మార్చి 25: గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి వేళలో ఎలాంటి అనుమతుల లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు లారీలు, ఎక్స్‌కవేటర్‌ను అధికారులు పట్టుకున్నారు. మండలంలోని ఓడేడ్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ముత్తారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఓడేడ్ గ్రామపంచాయతీలోని మానేరు వాగు నుంచి లారీల్లో ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో పోలీస్ సిబ్బందితో మానేరు వద్ద తెల్లవారుజామున మూడు లారీలతో పాటు ఎక్స్‌కవేటర్ పట్టుకున్నట్లు అయన తెలిపారు. పట్టుకున్న వాహనాలపై కేసు నమోదు చేసి మైనింగ్, టీఎస్ఎండీసీ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు వివరించారు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత నెల 19న 'మట్టి మాటున ఇసుక దందా' శీర్షికన నమస్తే తెలంగాణ దిన పత్రికలో కథనం ప్రచురితం కాగా, స్పందించిన అధికారులు రవాణాను నిలిపివేశారు. ఇప్పటి వరకు భూముల్లో పేరుకపోయిన ఇసుక మేటలను తీసేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకపోవడంతో అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా ఇలా ఇసుక రవాణా చేస్తున్నారు. పట్టుబడిన లారీ ఓనర్లు, డ్రైవర్లు, ఇసుక విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది మధునయ్య, గోపాల్, మైనింగ్, టీఎస్ఎండీసీ అధికారులు పాల్గొన్నారు.